క్లుప్తంగా

రైతాంగ సమస్యలపై పోరాడుదాం



ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్న రైతు కూలీలు

గరిడేపల్లి : రైతాంగ సమస్యలపై పోరాడేందుకు సిద్ధం కావాలని అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, మేకల కనకరావు, పాలెల్లి నాగయ్య అన్నారు. గురువారం మండలంలోని వెలిదండ, కోనాయిగూడెం, రంగాపురం గ్రామాల్లో 50 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ రైతు సంఘాల కేంద్ర కమిటీ పిలుపు మేరకు ట్రాక్టర్ల ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, యానాల సత్యనారాయణ, చనగాని లింగయ్య, చిట్టి లింగయ్య, వెంకటయ్య, జాన్‌రెడ్డి, తిరుపతయ్య, వెంకటి, శ్రీను, రమేష్, స్వామి, సైదులు, లూకాస్, సాంబయ్య తదితరులున్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోని గ్రంథాలయానికి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు రూ.10 వేల విలువైన పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధన విజయలక్ష్మి, ఏ.రేణుక, నాగరాజు, ఏ.వెంకటేశ్వర్లు, ఏ.రవికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీను, ఉపాధ్యక్షుడు గురువయ్య

చిలుకూరు : చిలుకూరు మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రెస్‌క్లబ్ గౌరవ సభ్యుడు దొడ్డా సురేష్‌బాబు ఆధ్వర్యంలో మండల విలేకరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మల్లం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సిద్దెల శ్రీను, ఉపాధ్యక్షుడిగా కాంపాంటి గురువయ్యతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, ఎస్‌ఐ చల్లా శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

పెన్నులు, ప్యాడ్లు పంపిణీ

మునగాల : గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కొక్కిరేణి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు, మండల యూత్ అధ్యక్షుడు నగేష్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం

నేరేడుచర్ల : ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని మొబైల్ దుకాణాల సంఘం గౌరవ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల మొబైల్ దుకాణాలు, రిపేరింగ్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మొబైల్ దుకాణాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా వంగపల్లి రంజిత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖదీర్, కోశాధికారిగా పి.నరేందర్, ఉపాధ్యక్షుడిగా వీరస్వామి, నరేష్, సహాయ కార్యదర్శులు శంకర్, లక్ష్మణ్, రాజు తదితరులున్నారు.

సాయికుమార్‌కు ఉత్తమ విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు



సాయికుమార్‌కు అవార్డు, ప్రశంసాపత్రం అందజేస్తున్న అధికారి రమేష్, సర్పంచ్

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి పిల్లుట్ల సాయికుమార్‌కు ఉత్తమ విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం గ్రామంలో విద్యార్థికి అవార్డును హైదరాబాద్‌లోని టీ హబ్, టీఎస్‌ఐసీ సంయుక్త అధికారి రమేష్ స్థానిక సర్పంచ్ కీత జయమ్మధనమూర్తితో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టీఎస్‌ఐసీ), టీహబ్ సంయుక్తంగా నిర్వహించిన విలేజ్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో ఇండస్ట్రీయల్‌లో ఫైర్ సేఫ్టీకు సంబంధించిన రోబోను సాయికుమార్ ఆవిష్కరించడంతో ఈ అవార్డు అందించినట్లు తెలిపారు. ఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సతీష్, ఉపసర్పంచ్ కల్పన, విద్యార్థి తండ్రి పిల్లుట్ల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, పలు సంస్థలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. –సాక్షి నెట్‌వర్క్



కోదాడ ప్రగతి మహిళా మండలి కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, తదితరులు



హుజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మేళ్లచెరువులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ సురేష్‌యదవ్



మోతె : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ యాదగిరి, అధికారులు, ప్రజాప్రతినిధులు



హుజూర్‌నగర్: ఆర్డీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, ఆర్డీఓ వెంకారెడ్డి



కోదాడ: కాంగ్రెస్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి, నాయకులు



మునగాల : తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కృష్ణానాయక్



నడిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మఠంపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో..



హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న సీఐ రామలింగారెడ్డి, పోలీసులు



గరిడేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ శిరీష, ఎంపీటీసీ గోపిరెడ్డి



కోదాడరూరల్: చిమిర్యాల రైతువేదికలో జాతీయ గీతం ఆలపిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నేరేడుచర్ల : పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు



మునగాల గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ ఉపేందర్



కోదాడరూరల్: అల్వాలపురంలో డాక్టరేట్ పొందిన రాంప్రసాద్‌ను సన్మానిస్తున్న గ్రామపెద్దలు



నడిగూడెం: సిరిపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



నేరేడుచర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చల్లా శ్రీలతారెడ్డి



నేరేడుచర్ల : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సరిత



మునగాల : వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..



చిలుకూరు : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రాజేశ్వరి, పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీఓ



హుజూర్‌నగర్‌లో కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్



మఠంపల్లి పీఏసీఎస్‌లో జెండాకు వందనం చేస్తున్న చైర్మన్, వైస్‌చైర్మన్, అధికారులు, ప్రజాప్రతినిధులు



హుజూర్‌నగర్: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ గీతం ఆలపిస్తున్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్, కమిషనర్



నేరేడుచర్ల మున్సిపాలిటీలో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



పాలకవీడులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ గ్యామా

ఆలయం నిర్మించడం సంతోషకరం

● మాజీ ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : మండలంలోని ఈదులవాగు తండాలో నూతనంగా వీరాంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం సంతోషకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. గురువారం ఆమె ఆలయ నిర్మాణానికి రూ.30వేల విరాళాన్ని అందజేసి మాట్లాడారు. ఎంపీటీసీ సభ్యురాలు బోడ సైదమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాణోతు నాగరాజులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

మండలంలోని నేలమర్రిలో ఇటీవల మృతిచెందిన నలబోలు అంతమ్మ, తాడువాయితండాలో మృతిచెందిన కాంగ్రెస్ నాయకురాలు మాలోతు గమ్లి కుటుంబాలను పద్మావతి గురువారం పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లా కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి శ్రీనివాస్, కాసర్ల శ్రీనివాస్ ఎలియాస్ బోస్, హరిబాబు, నవీన్‌రెడ్డి, భిక్షం, వీరన్న పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

కనుల పండువగా విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్మించిన దేవాలయాల్లో కనకదుర్గమ్మ, ముత్యాలమ్మ, పోతురాజుల విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాన్ని గురువారం కనుల పండువగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ఉదయం నుంచి పూజారులు సరస్వతిభట్ల వెంకటరమణమూర్తి, లక్ష్మప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్‌రావు, ఉత్తమ్ పద్మావతి, కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ పాండు రంగారావు, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, సర్పంచ్ కమతం కొండలు, ఆలయ కమిటీ చైర్మన్ పిండ్రాతి హనుమంతరావు లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. చిలుకూరు మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.



చెన్నారిగూడెంలో విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

ప్రభుత్వ బడుల్లో విప్లవాత్మక మార్పులు

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి : సీఎం కేసీఆర్ పాలనలో ప్రభుత్వ బడుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు- మన బడిలో భాగంగా రూ.15.50 లక్షల వ్యయంతో చేపట్టిన డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కార్పొరేట్ విద్య అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, ఎంపీటీసీ కడియం స్వప్న, తహసీల్దార్ కార్తీక్, ఎంపీడీఓ వనజ, ఎంఈఓ చత్రునాయక్, పాఠశాల కమిటీ చైర్మన్ నగేష్, హెచ్‌ఎం సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రమీలావెంకటరమణారెడ్డి, ఉప సర్పంచ్ సైదాబీ, రాజ మహ్మద్, మండల అధ్యక్షుడు కృష్ణనాయక్, వీరంరెడ్డి సెంబీరెడ్డి, సైదులు, గురువయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

గరిడేపల్లి : అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో భారీగా చేరుతున్నారని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ ఆధ్వర్యంలో సీత్లాతండాకు చెందిన 25 కాంగ్రెస్ కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్ గౌడ్, సీత్లాతండా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బాబునాయక్, బాలునాయక్, డీలర్ నాగేందర్, శంకర్‌నాయక్, సుమన్, హుస్సేన్, సైదా, బీముడు, ఉపేందర్, శ్రీరామ్, పాండు, సైదులు తదితరులున్నారు.



గరిడేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

సహకార సంఘాల అభివృద్ధికి పెద్దపీట

హుజూర్‌నగర్ : సహకార సంఘాల బలోపేతంతోనే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో నాబార్డు నిధులు రూ.68.48 లక్షలతో నిర్మించిన పీఏసీఎస్ గోదామును గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. డీసీసీబీ సీఈఓ మధన్‌మోహన్, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, ఎన్‌డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్, పీఏసీఎస్ చైర్మన్‌లు అర్చన, శ్రీనివాస్, వైస్ చైర్మన్‌లు మధుసూదన్‌రెడ్డి, నాగేశ్వరరావు, సీఈఓ నరేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా దర్గా ప్రారంభోత్సవం

గరిడేపల్లి : మండలంలోని కుతుబ్‌షాపురంలో నిర్మించిన కుతుబ్‌షావలి దర్గా ప్రారంభోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ నల్లపాటి ప్రమీల భాస్కర్, ఎంపీటీసీ అరుణాభిక్షం, సతీష్, గురువయ్య, నాయకులు తదితరులున్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



అధికారులకు సూచనలిస్తున్న తహసీల్దార్

పాలకవీడు : మూడు రోజుల పాటు వైభవంగా జరిగే జాన్‌పహాడ్ దర్గా ఉత్సవాల్లో భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహసీల్దార్ శ్రీదేవి అన్నారు. గురువారం ఆమె రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖల అధికారులతో కలిసి ఉర్సు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధాన ఘట్టమైన గంధం ఊరేగింపుకు శుక్రవారం రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు.

జిల్లా ఉత్తమ అధికారులకు సన్మానం



ఉత్తమ అధికారులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

నడిగూడెం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం నడిగూడెం తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్యలు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఉత్తమ అధికారులుగా పురస్కారాలు పొందారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ బానాల కవిత, ఎస్‌ఐ ఏడుకొండలు, సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్, నాగరాజు, కోటిరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీ అధికారి మౌలానాకు..

హుజూర్‌నగర్‌రూరల్ : ఉత్తమ పంచాయతీ అధికారిగా హుజూర్‌నగర్ ఎంపీఓ మౌలానా ఎంపికై గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీడీఓ శాంతకుమారి, సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి ఎంపీఓను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లింగమంతులస్వామి విగ్రహాల ఊరేగింపు



విగ్రహాల ఊరేగింపులో పాల్గొని డోలు వాయిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య

కోదాడ : పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డులో నూతనంగా నిర్మించిన లింగమంతులస్వామి దేవాలయంలో ఏర్పాటు చేయనున్న దేవతామూర్తుల విగ్రహాలను గురువారం భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పట్టణంలో ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం అభయాంజనేయస్వామి దేవాలయం నుంచి మేళతాళాలతో ప్రత్యేక వాహనంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కృపతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యాక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలి



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, టీపీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హాత్‌సే హాత్ యాత్ర కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30 నుంచి నిర్వహించే హాత్‌సే హాత్ యాత్ర గురించి కాంగ్రెస్ బూతు లెవెల్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సాముల శివారెడ్డి, అజీజ్ పాషా, శ్రవణ్ కుమార్, గల్లా వెంకటేశ్వర్లు, కోతి సంపత్ రెడ్డి, వై.వీరబాబు, జి.రాములు, యోహాన్, లచ్చిమల్ల నాగేశ్వరరావు, బెంజిమెన్, కె.పుల్లయ్య, పి.రామ్మూర్తి, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ బహూకరణ

మోతె : మండలంలోని రాఘవాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన కొరిపెల్లి వినయ్ (ఎస్‌ఐ) గణతంత్ర దినోత్సవం సందర్భంగా తన తండ్రి డీలర్ లింగయ్య జ్ఞాపకార్థం రూ. 7వేల విలువ గల మైక్‌సెట్ బహూకరించారు. ఈ సందర్భంగా వినయ్‌ను హెచ్‌ఎం నిమ్మల శ్రీనివాస్, సర్పంచ్ గుండాల గంగులు అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పజ్జూరి రేణుక, విద్యా కమిటీ చైర్మన్ పజ్జూరి ఉపేందర్, కొరిపెల్లి విక్రం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.